క్లుప్తంగా

మందమర్రి ఏరియా జీఎంగా మనోహర్


జీఎంను సన్మానిస్తున్న అధికారులు

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియా జీఎంగా మనోహర్ సోమవారం జీఎం ఆఫీస్‌లోని తన ఛాంబర్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎంను ఏరియా అధికారులు, ఆఫీస్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏరియా పరిస్థితిని తెలుసుకున్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం రాజేశ్వరరెడ్డి, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు షైడీశ్వర్, కేకే–ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, శాంతిఖని ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయప్రసాద్, తదితరులు ఉన్నారు.

మురుగు కాలువ నిర్మాణానికి నిధులు విడుదల

సాక్షి ఎఫెక్ట్..

కోటపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన మురుగు నీరు నిలువగా, ఈ నెల 14న 'ఫిర్యాదు చేసినా పట్టించుకుంటలేరు' అనే శీర్షికన 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. కథనానికి అధికారులు స్పందించి ఎంపీపీ నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేసి, నీరు నిల్వకుండా కాలువ నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎంపీపీ సురేఖా తెలిపారు. మురుగు కాలువ నిర్మాణానికి కృషి చేసిన 'సాక్షి'కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం టెండర్లు రద్దు చేయాలి

పాతమంచిర్యాల: జిల్లాలో మద్యం టెండర్లను రద్దు చేయాలని పీవైఎల్ రాష్ట్ర నాయకులు మనోహర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం టెండర్లు నిర్వహించి మద్యం షాపులను పెంచడం వల్లా, యువత మద్యానికి బానిసవుతున్నారని, మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆరోపించారు. మద్యం షాపులకు బదులుగా విద్యాలయాలు స్థాపించి విద్యావ్యాప్తికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పీవైఎల్ నాయకులు మహేందర్, మక్బూల్ పాల్గొన్నారు.

మురుగు నీళ్లు వస్తున్నయ్..?



లక్సెట్టిపేట: మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మున్సిపల్ అధికారులు మురుగు నీరు సరఫరా చేస్తున్నారని, కాలనీవాసులు అబ్దుల్ ఫిరోజ్ తెలిపారు. రెండు రోజులుగా మురుగు నీరు సరఫరా అవుతుందని, నీళ్లను ఫిల్టర్ చేయకుండా సరఫరా చేస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడ్డారు. మున్సిపల్ అధికారులకు పలుమార్లు తెలిపినా, పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోయారు.

చెన్నూర్ టీడీపీ అభ్యర్థిగా సంజయ్



చెన్నూర్: చెన్నూరు నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించారని టీడీపీ పార్లమెంట్ ఇంచార్జి సంజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఇతర నాయకులతో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబును కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ



బెల్లంపల్లి: ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సోమవారం బెల్లంపల్లిలో 'మార్పు కోసం' పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర సూలియా ఎమ్మెల్యే బాగీరథీ మురుల్యా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి తదితరులు పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోవర్ధన్, రజినీ, రాజులాల్, రామయ్య, రాజయ్య, శివలింగయ్య, నవీన్, కళ్యాణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల పంచమి


రామకృష్ణాపూర్: మొక్కులు చెల్లిస్తున్న భక్తులు


దండేపల్లి: మేదరిపేటలో పాలు పోస్తూ..


బెల్లంపల్లి: నాగేంద్రుడికి మొక్కుతున్న మహిళలు


చెన్నూర్: శివాలయంలో పూజలు


బెల్లంపల్లి: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

భీమారం/మంచిర్యాలఅర్బన్/తాండూర్/దండేపల్లి/రామకృష్ణాపూర్/జన్నారం/చెన్నూర్/నెన్నెల/బెల్లంపల్లి/బెల్లంపల్లిరూరల్: నాగులపంచమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజ లు చేశారు. అభిషేకాలు నిర్వహించారు. శివాలయం, శ్రీ షిర్డీసాయి బాబా దేవా లయం, శ్రీ కోదండ రామాలయం, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆయా ప్రాంతాల్లోని పుట్టలకు మహిళలు పూజలు చేసి, పుట్టల్లో ఆవుపాలు పోసి సల్లంగా చూడాలని నాగేంద్రుడిని వేడుకున్నారు. పూలు, కొబ్బరికాయలు, జొన్నపేలాలు, మంగళహారతులతో నాగదేవతకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇళ్లలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.


మంచిర్యాలఅర్బన్: వేడుకల్లో పాల్గొన్న మహిళలు


నెన్నెల బ్రహ్మంగారి ఆలయం వద్ద...


బెల్లంపల్లిరూరల్: పాలు పోస్తున్న మహిళలు


భీమారంలో పుట్టలో పాలు పోస్తున్న మహిళలు


తాండూర్: పుట్టకు పూజలు

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు


జిల్లా కేంద్రంలో సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు


చెన్నూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు


బెల్లంపల్లిలో రంగులు పూసుకుని సంబురాలు

మంచిర్యాలటౌన్/దండేపల్లి/నస్పూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే దివాకర్ రావుకు కేటాయించడంతో నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, నస్పూర్, మంచిర్యాలరూరల్, జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. బీఆర్ఎస్ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో దివాకర్‌రావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, యువనాయకులు నడిపెల్లి విజిత్‌రావు, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, బీఆర్ఎస్ నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, కౌన్సిలర్లు, పట్టణ ఉపాధ్యక్షుడు నొండ్ల, సంతోష్ చారి, హాజీపూర్‌లో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, జీవన్‌రావు, ఎంపీపీ స్వర్ణలత, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి నియోజకవర్గంలో...

బెల్లంపల్లి/వేమనపల్లి/భీమిని/కాసిపేట/తాండూర్/నెన్నెల/బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యేగా మరోసారి పోటీ చేసే అవకాశాన్ని సిట్టింగ్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు ఖరారు చేయడంతో సంతోషంతో బీఆర్ఎస్ శ్రేణులు, మద్దతుదారులు, కుటుంబ సభ్యులు సంబురాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చారు. మోటారు బైక్‌లతో ర్యాలీ చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి దుర్గం జయతార, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, అఫ్సర్, శ్రీలత, అశోక్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి వెంకటేష్, మహిళా నాయకురాలు పోరండ్ల సత్యవతి, వేమనపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుమాదవ్, లక్ష్మీకాంత్, సర్పంచ్‌లు కుబిడె మధుకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భీమయ్య, పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేష్, మాజీ ఎంపీపీ వెంకటేషం, సర్పంచ్‌లు బాపు, రాజలింగు, శ్రీనివాస్, భీమినిలో జెడ్పీటీసీ కొటారపు సత్యనారాయణ, కన్నెపల్లి మండల రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మాదవరపు శ్రీరామరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయిని రంగారావు, సర్పంచులు సుంకరి తిరుపతి, అశోక్‌గౌడ్, వెంకటేష్, తాండూర్‌లో బీఆర్ఎస్ మండల కో ఆప్షన్ సభ్యుడు రహమత్ ఖాన్, ఎంపీటీసీ మొగిలి శంకర్, సర్పంచ్ క్రిస్టఫర్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి, బెల్లంపల్లిరూరల్‌లో బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఆలయ చైర్‌పర్సన్ మాసాడి శ్రీదేవి, కౌన్సిలర్లు శ్రీలత, సంగీత, లావణ్య, సరిత, అస్మా, కన్నాల సర్పంచ్ జిల్లెపల్లి స్వరూప, నెన్నెలలో ఎంపీపీ రమాదేవి, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం బీఆర్ఎస్ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జన్నారం: ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భుక్య జాన్సన్‌నాయక్‌కు ఎంపిక చేసినందుకుగాను జన్నారం మండలంలో ఆయన మద్దతుదారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు సంబురా లు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. టపాసులు కాల్చి, రంగులు చల్లుకుని సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాదాడి సరోజన, ముఖ్య కార్తకర్తలు ఫజల్‌ఖాన్, విజయ ధర్మా ఉప సర్పంచ్ రాజుగౌడ్, గోపాల్, అంజిత్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నూర్ నియోజకవర్గంలో...

భీమారం/చెన్నూర్/చెన్నూర్‌రూరల్/జైపూర్/రామకృష్ణాపూర్/మందమర్రిరూరల్: చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంపై బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు జగన్నాథుల శ్రీనివాస్, మహేశ్, తుమ్మ రమేశ్, నాయకులు మానిశెట్టి శ్రీనివాస్, గర్రెపల్లి వెంకటనర్సయ్య, మహేందర్, కొండపర్తి వెంకటరాజం, అఖిల్, ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, జైపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బల్మూరి అరవీందర్‌రావు, ప్రధానకార్యదర్శి పాలమాకుల సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండు తిరుపతి, మందమర్రిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగిలి రవీందర్, బీఆర్ఎస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకూ ఎమ్మెల్యే దివాకర్‌రావు


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గఢ్‌పూర్ గ్రామంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సోమవారం గడపగడపకూ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. గ్రామంలో గడపగడపకుకూ వెళ్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఇంటింటికీ సీఎం కేసీఆర్ అందిస్తున్న పథకాలు, లబ్ధి వివరాలను తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. మరోసారి ప్రభుత్వం వస్తే పెన్షన్‌లు పెరగడంతో పాటు మరింతగా అభివృద్ధి, సంక్షేమం చేరువవుతుందన్నారు. గ్రామంలో ప్రజల యోగక్షేమాలు ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జీవన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లస్మయ్య, ఎంపీపీ కో ఆప్షన్ రఫీక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు మెరుగైన పాలన


పాదయాత్ర చేస్తున్న నాయకులు

బెల్లంపల్లిరూరల్: కాంగ్రెస్ పార్టీ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర కార్యదర్శి రొడ్డ శారద, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'పల్లెపల్లెకు కాంగ్రెస్' పాదయాత్ర సోమవారం బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి, ఆకెనపల్లి, నేతకాని వాడ, లింగాపూర్ గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక పాలన సాగిస్తూ, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీ నాయకులకే పరిమితమవుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి రోజులు వస్తాయని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బెల్లంపల్లి, కాసిపేట మండల అధ్యక్షులు మల్లేష్, కృష్ణ, నియోజకవర్గ నాయకుడు నాతరి స్వామి, ఎంపీటీసీ మల్లమ్మ, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ జెడ్పీటీసీ



జన్నారం: మండల మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు లావుడ్యా బక్షి నాయక్ సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో తగినంత గుర్తింపు లేకపోవడం వల్లే, తాను పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన ఫోన్ ద్వారా తెలిపారు. ఆయన వెంట నిర్మల్ జిల్లా నాయకులు శ్రీహరిరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జులు ఉన్నారు.

దండేపల్లి మాజీ ఎంపీటీసీ..

దండేపల్లి: మండలంలోని కన్నెపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ముత్తె నారాయణ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం రాత్రి మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.



ఘనంగా సీనియర్ సిటిజన్స్ డే


వృద్ధులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు


బెల్లంపల్లి: సన్మానిస్తున్న నిర్వాహకులు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డేను సోమవారం నిర్వహించారు. టేకులబస్తీలోని కేపీఆర్ కన్వెన్షన్ హాల్లో వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్‌కు శాలువా కప్పి సన్మానం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ రోడ్లు భవనాల విభాగం చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్, సీనియర్ ఉపాధ్యాయురాలు ఎర్ర సువర్ణ, టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ చైర్మన్ కాంపల్లి ఉదయ్‌కాంత్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీనగర్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో సోమవారం లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని 24మంది వృద్ధులను లయన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, జోన్ చైర్‌పర్సన్ డేగ బాబు, వి.మధుసూదన్ రెడ్డి, వినయ్‌కుమార్, సత్యపాల్ రెడ్డి, చందూరి మహేందర్, రాధాకృష్ణ, ఆశ్రమం నిర్వాహకులు సదానందం, తిరుమల పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి

కాసిపేట: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు పూర్తిస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని కర్ణాటక రాష్ట్రం సులియా నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే భాగీరథీ మురిలియా సూచించారు. సోమవారం బీజేపీ ఎమ్మెల్యేల పర్యటనలో భాగంగా మండలంలోని ముత్యంపల్లిలో నిర్వహించిన బీజేపీ కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బీజేపీ మండలాధ్యక్షుడు అట్కాపురం రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్, రాజులాల్‌యాదవ్, కేశవరెడ్డి, రజిని, పెద్దపల్లి శంకర్, దేవునూరి సంతోష్‌కుమార్, సూరం సంపత్, పోశం తదితరులున్నారు.


మాట్లాడుతున్న భాగీరథీ మురిలియా

'అభయ యాప్'పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

మందమర్రిరూరల్: ఆటో ప్రయాణికుల శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఆధునిక సాంకేతికతను ఉపయోగించి 'అభయ యాప్'ను రూపొందించినట్లు మందమర్రి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో సోమవారం ఆటో డ్రైవర్స్‌కు మందమర్రి ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి సీఐ హాజరై అవగాహన కల్పించారు. అభయ యాప్‌ను ఆటో ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా నేరాలను అదుపు చేయొచ్చన్నారు. ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్‌తో కూడిన యూనిట్ నంబర్ కలిగి ఉండాలని సూచించారు. ఆటో డ్రైవర్స్ మద్యం సేవించి డ్రైవ్ చేయరాదని, ఆటోకు సంబంధించిన ప్రతి ధ్రువపత్రం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ గమ్యానికి చేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎన్నికల నిర్వహణపై అవగాహన

చెన్నూర్: పట్టణంలోని రైసింగ్‌సన్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. పాఠశాల క్లాస్ లీడర్‌ను ఎన్నుకునేందుకు ఎన్నికల సంఘం మాదిరిగా, బ్యాలెట్ బాక్స్‌లను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఖాజా ఖంరోద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయిపేటలో వైద్య పరీక్షలు

చెన్నూర్‌రూరల్: మండలంలోని రాయిపేట గ్రామంలో అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించారు. మొత్తం 67మందికి వైద్య పరీక్షలు చేయగా 9మందికి జ్వరం ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేశారు.

'ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం'

నస్పూర్: సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని శ్రీరాంపూర్ ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ వి.పురుషోత్తం రెడ్డి తెలిపారు. శ్రీరాంపూర్ ఓసీపై సోమవారం ఏరియా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లోక్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వంహించారు. ప్రాజెక్టు ఆఫీసర్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని, రోగ నిర్ధారణ అయితే డాక్టరు సలహా, సూచన ప్రకారం మందులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో యాక్టింగ్ మేనేజర్ శ్రీనివాస్, పిట్ సెక్రటరీ కందుల శంకరయ్య, ప్రాజెక్టు ఇంజనీర్ శ్యాంసుందర్ రావు, సంక్షేమ అధికారి శంకర్, అధికారులు సంపత్, సారంగపాణి, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

రామకృష్ణాపూర్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. చెన్నూర్ నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దాసారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 15వ వార్డు కౌన్సిలర్ బింగి శివాని భర్త బింగి శివకిరణ్, పార్టీ సోషల్ మీడియా విభాగం నాయకులు ఇందాస్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు ముజాహిద్, మహిళా నాయకురాలు మంజుల తదితరులు రేవంత్‌ను కలిసిన వారిలో ఉన్నారు.